4

# మన మతాచారములకు ఒక వాక్యభాగమును అన్వయించడం ఎలా

## (భాగం 1)

*ప్రారంభమునకు: "నేను దేవుడ్ని ఎలా ఆరాధించాలి?"; "21వ శతాబ్దంలో ఆయన సంఘం ఎలా ఉండాలి?"; "పునరుద్ధరణ అంటే ఏమిటి?" అన్న ప్రశ్నలను ప్రజలు ఈనాడు అడుగుతున్నారు. మొదటిగా క్రీస్తు ఆయన శిష్యులు మొదటి శతాబ్దపు సంఘానికి నిర్దేశించిన విధానాన్ని అనుసరించడం యొక్క ప్రమాణత్వమును చూద్దాము.*

వాక్య బోధనను మన విశ్వాసాలకు దానికి అన్వయించినట్లే (వేదాంత అన్వయింపు), మనం ఎలా జీవించాలన్న విషయానికి (నైతిక అన్వయింపు) వాక్య బోధనను మతపరంగా మనం చేయు పనులకు అన్వయించాలి. వాక్య బోధనను మతపర ఆచారాలకు ఎలా అన్వయించాలని ఈనాడు అనేకమంది ఆలోచిస్తుంటారు. "మొదటి శతాబ్దపు సంఘం గురించి క్రొత్త నిబంధనలో ఇయ్యబడిన బోధన మనమీనాడు ఎలా ఆరాధించాలి, ఎలాంటి సంఘాన్ని స్థాపించాలి, రక్షించబడుటకు ఏం చేయాలి అన్న విషయమై ఎలా ఉపకరిస్తుంది?" అని వారు అడుగుతుంటారు.

ఆనాటి సంఘానికి యేసు మరలా తిరిగి వచ్చేంతవరకు క్రొత్త నిబంధన ఒక "విధానాన్ని" అందిస్తుందని ఈ పాఠములన్నిటిలోనూ మనం భావిస్తున్నాము. నిజానికి ఈ నమ్మకం వందేళ్ళకు పైగా అనేక క్రీస్తు సంఘాలలో ఒక లక్షణంగా ఉంది. క్రీస్తు సంఘాలు ఏవి? "మొదటి శత్దాపు సంఘం గురించి క్రొత్త నిబంధన ఏం బోధిస్తుందో దాన్ని కనుగొనేందుకు అక్కడికి వెళ్లేలా ప్రజలను ప్రేరేపితం చేసి, మన కాలంలో దేవుడు అన్ని అంశాలతో సంఘాన్ని పునరుద్ధరిండమే" అని మనం చెప్పవచ్చు. ఈ ప్రయత్నాన్నే, మనం "పునరుద్ధరణ విన్నపం" అని పిలుస్తున్నాం.

క్రొత్త నిబంధన సంఘాన్ని పునరుద్ధరించే అవసరత సందేహాస్పదమైనది. వాక్య బోధనను సంఘ ఆచారాలకు ఎలా అన్వయించాలో తెలుసుకునే ముందు, క్రొత్త నిబంధన క్రైస్తవ్యాన్ని పునరుద్ధరించే భావన క్రమబద్ధతను గురించి ఆలోచించాలి. ఈ విన్నపం సరియైనదేనా? పునరుద్ధరణ విన్నపమును సమర్థిస్తూ ఈ పాఠం చెప్పబడుతుంది.

### పునరుద్ధరణ సూత్రములను ఆవిష్కరించడము

పునరుద్ధరణ సూత్రములకు కారణం ఏమిటి? ఈ ఉద్యమం వెనుకనున్న కొన్ని సత్యాలను చూద్దాము.

*యేసునకు సర్వాధికారముంది. అపొస్తలులు ఆయన అధికారంతో బోధించారు.* మహా ఆజ్ఞలను యిచ్చునప్పుడు, ఆయన యిలా అన్నాడు,

> పరలోకమందును, భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి. తండ్రియొక్కయు, కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు, నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగ సమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను (మత్తయి 28:18–20).

అపొస్తలులు క్రీస్తు అధికారముతోనే బోధించారు. కాబట్టి వారి సందేశం దేవుని వాక్యమే. మొదటి థెస్సలొనీకయులకు 2:13 యిలా చెప్తుంది "ఆ హేతువుచేతను, మీరు దేవునిగూర్చిన వర్తమాన వాక్యము మావలన అంగీకరించినప్పుడు, మనుష్యుల వాక్యమని యెంచక అది నిజముగా ఉన్నట్టు దేవుని వాక్యమని దానిని అంగీకరించితిరి గనుక మేమును మానక దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము. ఆ వాక్యమే విశ్వాసులైన మీలో కార్యసిద్ధి కలుగజేయుచున్నది."

యేసుని అధికారం చేత అపొస్తలులు విభిన్న ప్రాంతాలలో సంఘాలు స్థాపించారు. దైవావేశిత అపొస్తలులు పరిశుద్ధాత్ముని చేత సర్వసత్యములోకి నడిపించబడి (యోహాను 16:13), మహా ఆజ్ఞలో యేసు ఇచ్చిన సూచనలను అనుసరిస్తూ, సువార్తను ప్రకటిస్తూ వెళ్ళారు. వారు ప్రకటిస్తుండగా, ప్రజలు బాప్తిస్మం పొంది సంఘానికి చేర్చబడి (అపొస్తలులకు 2:41; 1 కొరింథీయులకు 12:13), మరియు వారందరూ కలిసి సంఘంగా ఎదిగారు.

*ఈ స్థానిక సంఘాలు అపొస్తలుల చేత ఒక నిర్దిష్ట ప్రణాళిక విధాన ప్రకారం స్థాపించబడ్డాయి.* స్థానిక క్రైస్తవ సమూహాలు దైవావేశితులచే ఒకే విధంగా క్రమబద్ధంగా నడిపించబడ్డాయి. వారందరూ ఒకేలా ఆరాధించి, ఒకే సిద్ధాంతాన్ని బోధించారు (చూడండి 1 కొరింథీయులకు 4:17). వారు ఎన్నో విధాల్లో ఒకేలా ఉండడం అనేది వాటిని స్థాపించి, నడిపించిన దైవావేశితులైన వారు అనుసరించిన విధానాన్ని సూచిస్తుంది. తరువాత వీరు సంఘాలుగా ఏర్పడిన తరువాత నాయకులు వీరి నమ్మకత్వాన్ని ప్రశంసిస్తూ, వీరిలోని తప్పులనుబట్టి ఖండిస్తూ వీరికి ఉత్తరాలు వ్రాశారు. *మొదటి శతాబ్దపు సంఘాలకు వ్రాయబడిన పత్రికలలో ప్రోత్సాహం మరియు గద్దింపు రెండు ఉండడం బట్టి వీరు విమర్శింపబడేందుకు ఒక ప్రామాణికత అస్తిత్వంలో ఉందని అర్థమవుతుంది.*

సంఘం పట్ల క్రొత్త నిబంధన యొక్క విధానం, ఒక స్థలంలోని సంఘమునకు కాదు గాని, ప్రతి దేవుని సంఘం విమర్శింపబడే ఒక ప్రామాణిక విధానం.

*ఆ విధానం శతాబ్దాల కాలంలో సంఘానికి మార్గదర్శకంగా ఉంది.* "యుగసమాప్తి" వరకు ప్రజలు యేసుని అధికారానికి లోబడియుండాలని యేసు కోరుతున్నారు (మత్తయి 28:18–20). తాను బోధించిన బోధ ఎన్నటికీ మార్చివేయబడకూడదని పౌలు నమ్మాడు. ఎవరైనా, ఆఖరికి పరమునుండి దూత వచ్చి ఈ బోధకంటే విభిన్న బోధను అందిస్తే అది శాపగ్రస్తమైనదని అతడు అన్నాడు (గలతీయులకు 1:8, 9). అపొస్తలులు, సువార్తికులు బోధించిన, పొందిన బోధను "పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ" అని యూదా వివరిస్తున్నాడు (యూదా 3).

*ఇంతకు ముందు చెప్పబడిన విధంగానే, క్రొత్త నిబంధన విధానాన్ని ప్రజలు విస్మరించారు.* విశ్వాసహీనతను అపొస్తలులు ముందే చెప్పారు (అపొస్తలుల కార్యములు 20:29, 30; 1 తిమోతి 4:1–3; 2 తిమోతి 4:3, 4; 2 థెస్సలొనీకయులకు 2:3, 4); మరియు అపొస్తలుల కాలం తరువాత ఇది నెరవేరింది. అనేక విషయాల్లో సంఘం "విశ్వాసాన్ని" వదిలేసింది.

*మొదటి శతాబ్దపు సంఘాన్ని మన కాలంలో పునరుద్ధరించడమే పునరుద్ధరణోద్యమ లక్ష్యం.* మన చుట్టునున్న మత శాఖలు విశ్వాసహీనతలో నున్నందున పునరుద్ధరణ లక్ష్యం వాటిని పునరుద్ధరించడం కాదు. గాని, మొదటి శతాబ్దపు సంఘాన్ని మన మాదిరిగా ఉంచుకోవడం మన ఉద్దేశం. ఆ సంఘం క్రీస్తు చేత కట్టబడి (మత్తయి 16:16–19). దైవావేశిత అపొస్తలుల చేత నిర్దేశకత్వం చేయబడింది. రక్షించబడిన వారు అందులో చేర్చబడ్డారు. ఆ సంఘంలోనే మనం దేవునిచే ఆమోదింపబడతాం.

*క్రొత్త నిబంధనలో చెప్పబడిన ప్రకారం, మొదటి శతాబ్దపు సంఘం యొక్క విధానాన్ని వెదకి అనుసరించడం పునరుద్ధరణ విధి.* క్రొత్త నిబంధనే సంఘ విధానం కాదు. సంఘ విధానాన్ని అది తెలియజేస్తుంది. మొదటి శతాబ్దంలోని ప్రతి స్థలంలోని సంఘం ఒక నిర్దిష్ట విధానంలో నిర్మించబడింది. *కాబట్టి క్రొత్త నిబంధనను చదవడం ద్వారా ఆ విధానాన్ని కనుగొని అనుసరించవచ్చు.*

క్రొత్త నిబంధన సంఘానికి సంబంధించిన ప్రతిదీ సర్వకాలాల సంఘ మాదిరిలో భాగంకాదు. కొన్ని ఆధారాలు, అనగా ఒకరినొకరు "పవిత్రమైన ముద్దు" పెట్టుకొనడం ద్వారా పలకరించుకోవడం వంటివి (రోమీయులకు 16:16) సాంస్కృతిక ప్రాంతీయ పరమైనవి. మరికొన్ని సంఘ శిశు దశకు చెందినవి. సంఘం విషయంలో దేవుడు చేసిన అద్భుత కార్యములు మొదటి శతాబ్దంలో ప్రత్యేక కాలం.

- దీన్ని నడిపించుటకు అపొస్తలులు నియమింపబడ్డారు.
- ఆయన ప్రేరేపించిన వారిచేత, దర్శనములు ఇయ్యబడిన వారిచేత ఇది నడిపించబడింది.
- ఆయన తన సంఘానికి దైవావేశిత సందేశాన్ని, క్రొత్త నిబంధనను అందించాడు.
- ఆయన కొందరికి (అపొస్తలులు, కొర్నేలీ, అతడి కుటుంబం) పరిశుద్ధాత్మ బాప్తిస్మమిచ్చాడు.
- కొంతమంది అద్భుతాలు చేసేలా, భాషలు మాట్లాడేలా (వారికి తెలియని భాష) ఆయన చేశాడు.

సంఘ శిశుదశ ఆయిపోయిన తరువాత, ఈ పద్ధతులు ఆగిపోయాయి (చూడండి 1 కొరింథీయులకు 13:8–10).

మొదటి శతాబ్దపు సంఘ విధులైన అపొస్తలులు సంఘాన్ని నడిపించడం వంటిది ఆగిపోయినప్పుడు భాషలో మాట్లాడడం అద్భుతాలు చేయడం వంటివి నిలిచియుండాలని అనుకోవడం అసంబద్ధ ఆలోచన. క్రొత్త నిబంధనలోని అద్భుత వరాలు ఒక "కట్ట" వంటివి (చూడండి మార్కు 16:17, 18; 1 కొరింథీయులకు 12:8–10); వాటిలో ఏదైనా నిలిచియుంటే, అన్నికూడ నిలిచేయుండాలి. కాబట్టి, క్రొత్త నిబంధన కాలంలో జరిగినట్లు

ఎవరైనా దేవుని శక్తితో భాషలతో మాట్లాడుతున్నా లేదా స్వస్థపరుస్తున్నా, మృతులను లేవనెత్తడం కూడా ఈనాడు జరగాలి![1]

క్రొత్త నిబంధన సంఘానికి సంబంధించి ప్రతిదీ కూడ క్రైస్తవ యుగంలో సంఘంపట్ల దేవుని విధానం కాదు కాబట్టి, పునరుద్ధరణ విన్నపమును ఆచరణలో తెచ్చునప్పుడు వ్యాఖ్యాన కర్త జాగ్రత్తగా ఉండాలి.

## పునరుద్ధరణ సూత్రం పక్షాన వాదించడం

క్రొత్త నిబంధన సంఘమును పునరుద్ధరించాలన్న విన్నపం ప్రతివాదించదగ్గదేనా? దీని విలువ మరియు ప్రమాణత్వమును నిరూపించేందుకు ఐదు వాదనలను ఇయ్యవచ్చు.[2]

(1) *పునరుద్ధరణ విన్నపం వాక్యానుసారమైనది.* దేవుడు ఆదిమ సంఘానికి ఇచ్చిన విధానికి వెళ్ళడం వాక్యానుసారం తను ఇచ్చిన విధానాన్ని ప్రజలు అనుసరించాలని ఆయన కోరుకుంటాడు. "కొండమీద నీకు చూపబడిన మాదిరిచొప్పున సమస్తమును చేయుటకు జాగ్రత్తపడుము" (హెబ్రీయులకు 8:5) అని దేవుడు మోషేతో అన్నాడు. ప్రజలు ఆయన విధానమును విడిచి పెట్టినప్పుడు "మార్గములలో నిలిచి చూడుడి, పురాతన మార్గములను గూర్చి విచారించుడి. మేలు కలుగు మార్గమేది అని యడిగి అందులో నడుచుకొనుడి" (యిర్మీయా 6:16) అని ఆయన కోరుతున్నాడు. దేవుడు ఆయన విధానం గురించి శ్రద్ధకలిగియున్నాడు. మనం దాన్ని విడిచిపెడితే తిరిగి దానిలోకి రావాలని ఆయన ఆశిస్తున్నాడు.

బోధన ఆవశ్యకతను గుర్తించి, అపొస్తలుల కాలంలో ఏం బోధింపబడిందో దాన్నే అనుసరించడం వాక్యానుసారం. భిన్నమైనది బోధించడం అనేది తీర్పులోనికి రావడం అని పౌలు చెప్తున్నాడు (గలతీయులకు 1:8, 9). వాక్యమునకు తిరిగి వెళ్ళడం వాక్యానుసారం. ఎందుకంటే, ఆ గ్రంథంలో స్వతంత్ర నియమం (యాకోబు 1:25) ఉంది; అది సంపూర్ణ మైనది, మరియు అది మనలను సంపూర్ణులుగా చేస్తుంది (2 తిమోతి 3:16, 17). అది దేవుని యొద్దనుండి వచ్చినది కాబట్టి దాన్ని మార్చే ధైర్యం చేయకూడదు (ప్రకటన 22:18, 19).

క్రొత్త నిబంధనలో చెప్పబడిన సంఘ ఆచారాలను పునరుద్ధరించేలా మనం వేడుకోవడం వాక్యానుసారం. ఆ సంఘము "క్రీస్తు రక్తము చేత వెలపెట్టి కొనబడినదని" (అపొస్తలుల కార్యములు 20:28) పౌలు చెప్తున్నాడు. సంఘం కొరకు యేసు చనిపోయాడు. తన స్వరక్తంతో దాన్ని కొన్నాడు! ఆ సంఘాన్ని పునరుద్ధరించాలని మనం కోరుకుందాం. బైబిలును నమ్మువారు, దాన్ని ప్రేమించువారికి బైబిలునందు పునరుద్ధరణ కంటే మరేదీ ప్రాముఖ్యంగా ఉండదు!

(2) *పునరుద్ధరణ సాధ్యమే.* మొదటి శతాబ్దపు సంఘాన్ని ఇరవై ఒకటవ శతాబ్దంలోనూ పునరుద్ధరించడం సాధ్యమే. ఎలా? దేవుని వాక్యం పరలోక రాజ్యపు విత్తనం అని క్రొత్త నిబంధన బోధిస్తుంది (లూకా 8:11). అంతేగాకుండా దేవుని వాక్యం సజీవమును. కార్య సాధకమైయున్నదని మనం చదువుతున్నాము (హెబ్రీయులకు 4:12; చూడండి 1 పేతురు 1:23).

విత్తనాలు వాటి వాటి "జాతిని" పునరుత్పత్తి చేస్తాయి (ఆదికాండము 1:11, 12). పుచ్చగింజ ఎప్పుడు నాటబడినా, ఎక్కడ నాటబడినా పుచ్చకాయనే ఇస్తుంది. అది అమెరికాలో,

ఆఫ్రికాలో, ఆస్ట్రేలియాలో, ఆసియాలో ఎక్కడ నాటబడినా పుచ్చకాయలే కాస్తుంది. అటువంటి విత్తనం మొదటి శతాబ్దంలో నాటబడి పుచ్చకాయలను ఇచ్చినప్పుడు. ఇరవయొక్కటవ శతాబ్దంలో అందులో జీవం ఉండి నాటబడినప్పుడు పుచ్చకాయలనే ఇస్తుంది.

అదే విషయం దేవుని రాజ్య విత్తనమైన “దేవుని వాక్యం” విషయంలోనూ సత్యం. అది ఎప్పుడు, ఎక్కడ, ఏ దేశంలో, మొదటి శతాబ్దమైనా, ఇరవై ఒకటవ శతాబ్దమైనా, అది నాటబడినప్పుడు, రాజ్యం అనగా, క్రొత్త నిబంధన సంఘాన్ని యిస్తుంది. దానితో పాటు మరేదీ నాటబడనంత కాలం. క్రొత్త నిబంధనలో చదువుకున్న అదే సంఘాన్ని అది ఫలిస్తుంది.

దేవుని వాక్యమనే విత్తు మొదటి శతాబ్దంలో ఇచ్చిన ఫలాన్నే ఇప్పుడు కూడా ఇస్తుందని నమ్మడం సహేతుకం. క్రైస్తవులయ్యేందుకు వారు చేసిన దాన్నే మనము ఈనాడు చేస్తే, ఆరాధన, అన్ని విషయల్లోనూ వారు జీవించినట్లుగా మనమూ జీవిస్తే వారివలె మనం ఉండలేమా? మనం క్రైస్తవులమవుతాం. క్రీస్తు సంఘ విశ్వాసులమవుతాము. అంతకంటే ఎక్కువ కాదు, తక్కువ కాదు.

(3) *మొదటి శతాబ్దపు సంఘ పునరుద్ధరణ ఆశించదగ్గది.* ప్రాథమికంగా ఇది ఆశించదగ్గది ఎందుకంటే వాక్యానుసారమైనది. అంతేగాకుండా, ఇది ఎందుకని ఆశించదగ్గదంటే, క్రీస్తునందలినున్న సోదరుల మధ్య ఇది ఐక్యతను పెంపొందిస్తుంది.

విశ్వాసులందరూ ఐక్యత కలిగియుండాలని దేవుడు కోరుతున్నాడు (యోహాను 17:20, 21; 1 కొరింథీయులకు 1:10). క్రీస్తునందు విశ్వాసముంచే వారందరూ అనేక విధాలుగా ఐక్యత కలిగియుండునట్లు ప్రయాసపడుతున్నారు. ఉదాహరణకు, శాఖేతర సంస్థలు, శాఖాపర సహకారం, సంఘ సదస్సులు వంటివి. అయితే, క్రీస్తు ప్రార్థించిన ఐక్యత, దేవుడు కోరుకున్న ఐక్యత వీటినుండి రాదు.

ప్రపంచంలోని సంఘం దేవుని సంతోషపెట్టే విధంగా, ఏకమనసు కలిగి ఎలా ఉండగలదు? ఇందుకు గల ఏకైక మార్గం, అందరూ ఐక్యమైయుండేందుకు బైబిలు ఒక్కటే మార్గదర్శకం. మనమందరం ఒక్కటయ్యేందుకు మనం దేన్ని దేవుడు చెప్పింది చేసేందుకు, అనుసరించేందుకు మనం సుఖముగా ఉంటే, మనం ఒకరిని అనుకరించాల్సిన పని ఉండదు. మనం దేవుడే అప్పగించిన సంఘంలో ఆయన విధానాన్ని జరిగించేందుకు మార్గం సుగమం చేయాలి. మనం ఇది చేస్తే క్రీస్తు నందు ఒక్కటై ఆయన వాక్యమునకు విధేయత చూపగలం.

(4) *క్రొత్త నిబంధన సంఘ పునరుద్ధరణ ప్రముఖ్యామైనది.* పునరుద్ధరణ అవసరత సకారాత్మక, నకారాత్మక మాటల్లో కనబడతుంది.

సానుకూల దృక్పథం నుండి చూస్తే ఒక వ్యక్తి రక్షింపబడాలంటే, అతడు యేసునందు నమ్మికయుంచి (యోహాను 8:24). తన పాపముల నిమిత్తం ప్రాయశ్చిత్తపడి (లూకా 13:3). క్రీస్తునందలి విశ్వాసాన్ని ఒప్పుకొని (మత్తయి 10:32) మరియు (నీటిలో మునగడం ద్వారా; మార్కు 16:16) బాప్తిస్మం పొంది, పాపక్షమాపణ పొందువాడు (అపొస్తలుల కార్యములు 2:38) అని క్రొత్త నిబంధన బోధిస్తుంది. ఈ పనులన్ని చేయువాడు రక్షింపబడతాడు. ఈ విధంగా ఒక వ్యక్తి క్రైస్తవుడై, సంఘంలో చేర్చబడతాడు (అపొస్తలుల కార్యములు 2:47). క్రీస్తు తన శరీరమై ఉన్న సంఘం యొక్క రక్షకుడు (ఎఫెసీయులకు 5:23; 4:4; 1:22, 23). మనం రక్షణ నిశ్చయతను కలిగియుండాలంటే, క్రీస్తు రక్షించే సంఘం అనగా క్రొత్త

నిబంధన సంఘంలో మనముండాలి.

వ్యతిరేక దృక్పథం నుండి చూస్తే, క్రొత్త నిబంధన విధానమునకు వ్యతిరేకంగా దాన్నినుండి తొలగిపోయే వారిని అది హెచ్చరిస్తుంది. "మనుష్యులు కల్పించిన పద్ధతులను దైవోపదేశములని బోధించడమును" (మత్తయి 15:9) ఇది నిషేధిస్తుంది. అలాగే క్రీస్తు బోధననుండి (2 యోహాను 9), తొలగిపోయి దానిలో నిలవకపోవడమును గురించి కూడ ఇది ఖండిస్తుంది. అలాగే అపొస్తలులు బోధించిన బోధకు మరో బోధ (గలతీయులకు 1:8, 9) దేవుని చిత్తమును చేయలేకపోవడము (మత్తయి 7:21) గురించి కూడా ఇది హెచ్చరిస్తుంది. దీనినుండి తప్పించుకునేందుకు ఒకరు దేవుని వాక్యాన్ని అర్థంచేసుకుని, దానికి విధేయలైయుండాలి. అటువంటప్పుడు, అతడు క్రొత్త నిబంధన క్రైస్తవ్యము యొక్క పునరద్ధరణలో భాగస్థుడౌతాడు.

మొదటి శతాబ్దంలోని క్రైస్తవునికియ్యబడిన ఆశీర్వాదాలు, అనగా పాపముల ప్రాయశ్చిత్తం, శాంతమునకు, పరలోక నిరీక్షణవంటివాటి గురించి క్రొత్త నిబంధన చెప్తుంది. అలాగే క్రొత్త నిబంధన ఒక సంఘం, ఒక జీవనమార్గం, లోబడవలసిన ఆజ్ఞల గురించి కూడా చెప్తుంది. అయితే సమస్య ఏమంటే ఈనాడు అనేకమంది ఆ సంఘంలో ఉండకుండానే, ఆ మార్గంలో జీవించకుండానే, ఆ ఆజ్ఞలను అనుసరించకుండగానే ఆత్మీయ మేలులు పొందాలని అనుకుంటున్నారు. క్రొత్త నిబంధనలో వాగ్దానం చేయబడిన ఆశీర్వాదములు క్రొత్త నిబంధన సంఘమునకు విడదీయరానివిగా ఉన్నాయి. ఆ ఆశీర్వాదములు కావాలంటే, మనమాయన సంఘంలోనుండాల్సిందే!

(5) *పునరుద్ధరణ విన్నపం ఆచరణాత్మకమైనది.* క్రొత్త నిబంధన క్రైస్తవ్యం పునరుద్ధరణ యొక్క ఆచరణాత్మకతకు ఆధారం అని అంతకుముందు కంటె బాగా పనిచేయడమే! పునరుద్ధరణ ఇదివరకు అనేక సమయాల్లో అనేక ప్రాంతాలలో జరిగింది.

కొద్ది సంవత్సరాల క్రితం స్పెయిను దేశంలో జువాన్ మాన్‌రాయ్ అనే బోధకుడు న్యూయార్క్ ప్రపంచ ప్రదర్శనకు వెళ్ళి అక్కడ అమెరికాలోని కొన్ని దేశాలు కూడా క్రొత్త నిబంధనను అనుసరిస్తున్నారని, అది వారు స్పెయిను దేశంలో పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తున్నారని అతడు అనుకున్నాడు. అయితే అమెరికాలోని లక్షలమంది, అంటే ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది అదే పనిలోనున్నారని తెలుసుకుని ఎంతో ఆనందించాడు. స్పెయిన్‌లో జరుగుతున్న – పునరుద్ధరణయత్నాల గురించి అమెరికా సహోదరులకు తెలియదు. మరియు అమెరికాలో పునరుద్ధరణ యత్నాల గురించి, స్పెయినువారికి తెలియదు కానీ వారు ఒకరి గురించి ఒకరు తెలుసుకున్నప్పుడు, వారి ఉద్దేశాలు, లక్ష్యాలు, సిద్ధాంతాలు ఒకటేనని తెలుసుకున్నాడు.

ఇదే విషయం ప్రపంచ వ్యాప్తంగా జరిగింది. పునరుద్ధరణ ఉద్యమాలు ఒకరికి తెలియకుండానే ఒకరికి ఇంగ్లాండులో స్కాట్‌లాండ్‌లో, అమెరికాలో, కెనడాలో, ఇండియాలో, ఇథియోఫియా, పోలండ్‌లో జరిగాయి. ఈ సంఘటనలన్నిటిలోనూ, వీరు క్రొత్త నిబంధన సంఘాన్ని పునరుద్ధరించేందుకు క్రొత్త నిబంధనకు తిరిగివెళ్ళినప్పుడు, ఆరాధన వ్యవస్థ సంఘ సిద్ధాంత విషయమై అందరూ ఒకే అభిప్రాయానికి రాగలిగారు.

పునరుద్ధరణ సూత్రం పనిచేస్తుంది. ఇది ఆచరణాత్మకమైనది. ఇది మరలా మరలా జరుగుతుంది, జరుగుతూనే ఉంటుంది. ప్రజలు విశాల దృక్పథంతో వాక్యాన్ని చదివితే,

అందులోని క్రీస్తు విధానాన్ని పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తే, దాని ఫలితం ఎప్పటిలానే ఉంటుంది. అది: క్రొత్త నిబంధన క్రైస్తవ్యం.

### ముగింపు

ఈనాడు వాక్య బోధనలను మతాచారములకు అన్వయించునప్పుడు, అందులో క్రొత్త నిబంధన సంఘ ఆచారమును పునరుద్ధరించడం కూడా ఉండాలి. సంఘంలోని ఏ ఆచారాలు అన్న విషయాన్ని నిర్ధారించేందుకు జాగ్రత్తతోకూడిన వ్యాఖ్యానం అవసరం. ఇది తరువాత పాఠం. పునరుద్ధరణ సూత్రానికి ప్రజలు తమను తాము సమర్పించుకున్నప్పుడు, వాక్యాధారమును పరిశీలించునప్పుడు, ఈనాటి సంఘం ఎలా ఉండాలో అందరూ అదే ముక్తాయింపునకు వస్తారు.

---

సూచనలు

[1]మొదటి శతాబ్దపు సంఘంలో భాగమైన అద్భుత సూచన క్రియలు ఇప్పటికీ కొనసాగింపబడుతున్న బోధనకు వ్యతిరేకంగా క్రొత్త నిబంధన సంఘ పునరుద్ధరణ విన్నపం అసంగతమైనది కాదు. (1) సంఘం వృద్ధిలోకి వచ్చినప్పుడు అద్భుత సూచక క్రియలు ఆగిపోతాయని పౌలు ముందే చెప్పాడు (1 కొరింథీయులకు 13:8–10). (2) ఆ కృపా వరములు అందించబడిన మూలం అనగా, అపొస్తలులు చేతులుంచడం అన్నది ఇప్పుడు అందుబాటులో లేదు. (3) కృపా వరముల అవసరత అనగా వాక్యమును రూఢిపర్చుడం అన్నది ఇప్పుడు అవసరం లేదు. (4) వరములు ఇప్పుడు రుజువుగా లేవు. క్రొత్త నిబంధన కాలంలో జరిగినట్లుగా ప్రజలు ఇప్పుడు చేయడం లేదు. [2]ఈ విభాగం Coy Roper, *Our Plea*, tract #127 in the "Flip-Top Tract" series (Ft. Worth, Tex.: Star Bible Publications, n.d.), 7-12. అనుమతితో తీసుకోబడింది.